# వి. వి. అక్క

"సంతకం చేయాలి" పోస్టుమాన్ కాగితం, పెన్నూ అందించాడు ఇంకూ పెట్టినచోట వేలుతో చూపించాడు. సంతకం చేస్తుండగ అడిగాడు,

'అసలు పేరేమిటి అక్కగారూ! అక్కాయ్ అనాలా?'

కళ్లద్దాలలోంచి వాడి నవ్వు మొహం చూసింది, సంతకం చేసి యిచ్చేస్తు అన్నది, గొంతులోనే గర్వం బయటపడుతుంది "వి అంటె విటుకుల అది యింటిపేరు, వి అక్క అంటే వీరక్క

పోష్టుమాన్ నవ్వుదాచుకుంటూ తలొంచుకువెళ్లి పోయాడు

చిన్న కవరుచింపి లోపలున్న కాగితం టెలిగ్రామ్ పైకి తీసింది. ఇంట్లోకిపోతూ చదివింది చిన్నప్పుడు ఇంగ్లీషు మీడియం స్కూల్లో చదివిన చదువు వంటబట్టి అలాగేఉన్నది. కూడబలుక్కుంటూ చదివింది. కొడుక్కి సీరియస్ అని పక్కింటి అబ్బాయి యిచ్చిన తంతి అది. అసలే పుక్కగాఉన్నది. గాలి స్తంభించిం. కుమ్ములో పెట్టినట్లున్నది."

'ఈ కోడలు తిమ్మక్క నా కొడుకు మొహానేం పెట్టక, వేరుకనగనూనే వ-టకువాడి డబ్బుమిగుల్చుకుని వన్నె వన్నెల చీరలు కడుతూ, సెంట్లు వాడుతుంది. వాడు లేనప్పుడన్నీ వేసుకుని తింటుంది. వాడికన్నీ నేతితో చేసినవే తినటం అలవాటు."
తలతాటించి మూతి విరిచి ప్రయాణమైంది.

వంటమీద అయివేజు తెచ్చుకోవటానికి వచ్చింది. అది గ్రామం, కరణంయింట్లో దిగింది, కరణం కూచోమని మర్యాద

చేశాడు. కరణంపెళ్లాం చిన్నది. రెండోసారి పెళ్లాడాడు. మొదటి పెళ్ళాం కానుపుకాక పోయింది. కరణం పెళ్ళం అడిగింది.

"వేడి నీళ్లున్నాయి స్నానంచేసి, అత్తెసరు పెట్టుకుంటారా

యెర్రగా చూసింది వీరక్క. ఆ చూపుకర్థం కరణానికి తెలుసు. "ఇప్పుడే రైలు దిగి వచ్చినామెను వంట చేసుకోమంటావేమే తెలివితక్కువ మొద్దా? నీ చేతనైందే నువ్వు చేసి వడ్డించేసెయ్! ఆవిడ వ్యవహారం మీద వచ్చింది. త్వరగా ముగించి పంపేయాలి. తంతి వచ్చింది' చెయ్యి తిప్పాడు.

వీరక్క మొహం మీదకి నవ్వు పాకింది.

"నీకూ నాకష్టం తెలుసు సుబ్రహ్మణ్యం! నీదంతా తండ్రి మనస్తత్వమే. మీ నాన్న పరుల కష్టం చూడలేకపోయేవాడు మీ అమ్మది ఇంకా పెద్దమనసు నకనకలాడే నన్ను చూసి బాధపడేదే. 'ఈవిడ పొట్ట వెన్నుకంటుకు పోయిందే' అని కళ్లు తడి అయేవి. అప్పటికప్పుడు పిండి కలిపి వేడివేడిగా కారప్పూస కరకరలాడేట్టు నేతితో వండేది. అని అభినయించింది.

అది తిని పడుకొనేదాన్ని, లేవగానే వేడి కాఫీ యిచ్చేది. పుణ్యాత్మురాలు" అని కల్లు కొంగుతో అద్దుకొన్నది.

బండి కట్టమని కబురు పెట్టు, నన్నెక్కడా క్షణం బతకనీయరు, డబ్బు ముట్టజెప్పితివా అన్నం తింటూనె వెళ్లిపోతా, పోవాలి తప్పదు, విచారించింది

నిలబడే ఉన్న భార్య అడిగింది,

నేను స్నానం చేయాలా?

అక్కర్లేదు కన్నా! వీరక్క ప్రేమ ఒలికించింది, నాక లాంటి భేషజాలు లేవు నేను అవద్ధర్మమె పాటిస్తా, అలాగే వండి వడ్డించు, వచ్చేస్తున్నా, బస్తా ధర యెంత వలికింది నాయనా? పాతర వేయించి వెల్లానే, పాతబియ్యం ధర మరికొంచెం వలుకుతుందే, బస్తా వన్నెండొందలవరకూ వలుకుతుందిట వమిట దిద్దుకొంటూ అన్నది.

మీరన్నీ కనుక్కొనే వస్తాను పిన్నిగారూ, కరణం స్కూడె లాగి డబ్బు లెక్కించసాగాడు.

## 2

ఇంట్లో కడుగు పెడుతూనే గంయ్ మని లేచింది వీరక్క కోడలుమీద గమికీలుచేసి, డాక్టరుకోసం వరుగెత్తి పిలుచు కొచ్చింది. కసిరి పెట్టితాళం తీయించింది. కొంగుపెట్టి విసురుతూ కొడుకు మంచం వక్కనే కూచున్నది.

వాడికి నిమ్మళించేదాకా నే వుడకేను కుంటాలే. నీనూనె వంటా నువ్వూ మీ అమ్మదగ్గరకి వో. చేయి తిప్పింది వీరక్క కోడలు మూతి ముడిచింది. మా అమ్మకి కడుపు వో యిందత్త యూ, లేవటంలేదు. ఇంట్లో చుట్టాలున్నారు. అది తీసుకురా యిది తీసుకురా అని పురమా యిస్తారు. డబ్బివ్వరు.

ముక్కి మూలిగి, తలతాటించి లేచింది వీరక్క. ఆపూటకి వక్కయింటి నించి, నెయ్యి బదులు తెచ్చింది. ఆ రోజు గడిచింది మరునాడు, కొడుక్కి నిమ్మలించిందిగానీ, పెద్దాసువత్రికి తీసికెళ్ళి వరీక్షలు చేయించాలన్నాడు డాక్టరు. వీరక్క

గడ భిడ చేసి! పూదరపెట్టి, కోడలుగాజులు రెండు తాకట్టు పెట్టి, డబ్బుతెచ్చి, ప్రయాణానికి సిద్ధం చేయించించి. దోవలోకి తిండీ, దిగినచోట వండుకునేందుకు గిన్నెలూ, పంచులూ, సరుకులూ సద్దించింది కోడలుచేత.

పెద్దాస్పత్రి వున్నవూళ్లో, హాస్పటల్‌కి దగ్గర్లో దూరపు బంధు వున్నాడు. ఆయునకి భార్య పోయింది. రెండోయేడు గడుస్తున్నది. కోడలు కాపరాని కొచ్చింది. ఇల్లు మానేజ్‌మెంట్ ఆయునదే.

బండిలోంచి దిగుతున్న వారిని చూశాడు.

మిమ్మల్నాదరించే మినిషలేదు. అన్నాడు కటువుగా.

తెలుసయ్యా! యెట్లా యెక్కడా ఖాళీల్లేవు. సత్రం చాలాదూరం. నా కొడుకు జబ్బుపడితే, పెద్దడాక్టరుకు చూపించాలని చెపితే వచ్చాము. నాకు వెసులుబాటే దసలూ. నువ్వేమ్మని రసినా రాగలనా? నా కొడకుమీద వాడిఅత్తవారి కెందుకుంటుదీ? డబ్బు ఖర్చు అని అరుస్తారు. పీనాసి మొహాలు,

బంధువు బిజినెస్ రన్ చేస్తున్నాడు రెడీమేడ్ గార్మెంట్స్ షాపు. టైమైందని వెళ్ళిపోయాడు. పేరక్క కొడుకు మంచం మీద పవ్వళించాడు. కోడలు చిరిచాపమీద, తలకింద చేయి పెట్టుకుని ముడుచుకు పడుకున్నది. చిన్న పిల్లలిద్దరూ వీధిలోకి పరుగెత్తారు.

వీరక్క కొంగు సరిదిద్దుకుంటూ, యింటికోడలితో అన్నది.

నేనట్లావెళ్లి, హాస్పటల్లో చేర్చే విషయం కనుక్కొని వస్తాను. నువ్వు వంటచేసి, వాళ్లకు పెట్టి నువ్వు తినేసేయ్ అమ్మాయ్. నే వచ్చేప్పటి కాలస్య మవుతుందేమో, నేనువచ్చి స్నానంచేసి అత్తె సరెక్కిస్తాలే. అన్నంలోకేం గావాలి గనక. ఉప్పూ వచ్చికారం కలిపి నిమ్మరసంపిండి తినేస్తా నీపూటకి మంచినెయ్యి వున్నదా? మజ్జిగచాలు.

బయటకు పో బోనున్న వీరక్కతో యింటికోడలన్నది.

మామగారి నడగాలండీ ఇవాళే ఏం వండాలో చెప్పి, సరుకులిచ్చి పోతారు. మధ్యాన్నం వస్తారు. నేను స్వయంగా నాకు తోచినది చేస్తే తిడతారు. అంత డబ్బున్నదా యింట్లో? రోజూ రెండుపూట్లా పిండి వంటలతో తినాలా? చారుఅన్నం చాలు అని నవ్వుతూనే అంటారండీ, యెదురు జవాబు చెపితే నా మొగుడు నా మీద చెయ్యి చేసుకుంటాడు.

వీధి గుమ్మం దాటుతున్న వీరక్క వెనక్కుతిరిగింది.

ఇవాళ నే వున్నాగాని నిన్నేమనలేడు. నీ మామగారి సంగతి నేచూస్తా. అత్తగారు లేకపోయినా కోడంత్రికం తప్ప లేదన్న మాట నీకు. మీ మామగారి మెడలు వంచటం నాకు తెలుసు, అని నవ్వింది. కొంగు విప్పి రెండు పదిరూపాయల నోట్లు కోడలు చేతిలో వుంచి వెళ్ళి పోయింది.

## 3

మామగారు ఆలస్యంగావచ్చి భోజనం కానిచ్చి వెళ్ళి పోయాడు. మొగుడొచ్చి అందర్నీ చూశాడు. నిలబడివున్న పెళ్లాంవంక చూశాడు, పెళ్లాంపెదిమ విరిచింది. తల అడ్డంగా

కథా నిలయం
5234
శ్రీకాకుళం



తిప్పింది. మొగుడు అన్నం తిని పోస్టాఫీసుకి వెళ్లిపోయాడు. ఫాక్సురన్ వేస్తాడు. మరదీ, అడపడచూ వచ్చీవెళ్ళారు. రాత్రి అయింది.

వీరక్క తన కొడుక్కు తాటాకు విసన కర్రతో విసురుతూ కింద కూచుని వున్నది. కాలిమీద రాస్తున్నది చేతిమీద రాస్తున్నది. గుండెనమీద రాస్తున్నది. అమృతాంజనం వాడింది, మందుతాగించింది, పిల్లలు అల్లరిచేస్తూ గంతులేస్తూ అరుస్తూ అక్కడే పరుగెత్తి అందుకుంటూ ఆడుతున్నారు,

ఉష్ అల్లరి చేయరాదు. మామయ్య జబ్బుగావున్నాడు విశ్రాంతి నివ్వాలని డాక్టరు చెప్పాడు. బయటికిపోయి ఆడుకోండి, చదువూ సంధ్యాలేదా ? బాగానే పెరిగారు అన్నది.

యజమాని కొడుకు అటుగావస్తూ నిలబడి విన్నాడు.

యేమి టమ్మోయ్ ! నీ కళ్ళజోడూ, పట్టుచీరా నువ్వూ, రెండ్రోజుల్నించీ గమనిస్తున్నాను. యెవరిచ్చా రధికారం దాష్టీకం చేయొచ్చని యెవరు చెప్పారు, యేమిటి నీ గొప్ప మామయ్య యెట్లా అయినాడూ ? మా అమ్మ నిన్ను నాయనమ్మా ! అని నోరారా పిలుస్తూండేది విన్నా. చేతులాడిస్తు వూళ్లోకి పోయొస్తు అర్డర్లు జారీ చేస్తున్నావే, ఇక్కడంతా వనివాళ్లా ? మీ కెంతాస్తి వున్నదీ ? యేం వుద్యోగాలు వెలిగిస్తున్నారూ. పిండి మిల్లూ నూనెమిల్లూ ఆడిస్తున్నా రంతేనా ? అంత ధనవంతులైతే ఫైవ్‌స్టార్ హోటల్లో దిగక పోయారూ ? నర్సింగ్ హోమ్‌లో చేర్పించకపోయావూ కొడుకుని నేనుపోయి డాక్టర్ని అడిగివచ్చా, అడ్మిట్ చేయక్కర్లేదుట మందులు

రాసిచ్చారుట, అవి వాడుతూవుంటే తగ్గిపోతుందిట, ఆ సుస్తీ అలాగే మూడు నెలలు పీడిస్తువుండి తగ్గిపోతుందిట, అన్నాడు.

ముందు సరిగా వినపడనట్టు, గూబమీద వేలుంచి గట్టిగా ఆడిస్తు మొహం చిట్లించి, పళ్లుబైటపెట్టి అడిగింది.

యేమిటీ అంటాడూ మీ ఆయనా ? అంతలోనే లేచినిలబడి కత్తిదూసి నించున్నచాంద్ బీబీలాగా పోజుపెట్టి యెర్రగా చూస్తు చేయి తిప్పుతూ అన్నది.

ఇట్లా అయితే యిహ మేం పోతాం ఒక్కక్షణముండము. మీకు బంధు ప్రీతిలేదు. మర్యాదా మట్టూ లేదు. నా మూడో కొడుక్కి సంబంధం కుదిరితే, తాంబూలాలు పుచ్చుకుని, నిశ్చయించి మరీవెళ్ళండి అని పెద్దమనుషులడిగితే వున్నా, నువ్వుండ మంటే మాత్రం నాకు వుండ వీలౌతుందా ? ఇంటినిండా ధాన్యం బస్తాలు, ఇనప్పెట్టిలో రొఖ్ఖం. కాపలావాడినన్నా నియమించకుండా వచ్చేశాం బహ్మానందం ! ఇలా పెంచావేం కొడుకునీ? రైలెన్నింటికీ, స్టేషన్లో ప్లాట్‌ఫామ్మీదుంటాంలే రైలు వేళదాకా, బండీ పిలుచుకు రా. బండిలో పరుపు వేయాలి. వీటిని తోడుపట్టి బండిలో వుంచాలి, నే నొక్కత్తె నే యెత్తగలనా తోడు పట్టుకురా. కోడలూ ! లేచి మూటా ముల్లే సర్దుపట్రా. యిల్లంతా తిరుగుతూ రంకె లేసింది.

## 4

తిరుపతిలో కొడుకుపెళ్లి ముగించుకుని, దిగువతిరుపతిలో సత్రంగదిలో గృహప్రవేశం తంతు ముగించింది వీరక్క.

బంధువు లెవరిదోవనవారు వెళ్లారు. పెళ్ళికొడుకు, యూనివర్శి టీలో వుద్యోగం చేస్తున్న స్నేహితుడిని చూసివస్తానని వెళ్లాడు. వీరక్క మిగిలిన వారిని వెంటేసుకుని తన మొదటి ఆడపడుచు మొదటి కొడుకు యింటికి బయలు దేరింది. డైరెక్టరీ తిరగే యించి, నంబరుచూసి ఫోన్‌చేయించింది. ఇంట్లోనే వున్నారని తెలిసింది. పెత్తనాల కెళ్లే అవకాశం అందగానే ఆనందం కలి గింది !

ఆ వచ్చేవారు మగనివేపువారని, యింటి యిల్లాలు, తమగౌవ్ప వెల్లడించాలనే వుద్దేశం కలిగి సాదరంగా ఆహ్వానిం చింది. సోఫాల్లో ఆసీనులైనారంతా. ప్లాస్టిక్‌ట్రేలో, ఐస్‌క్రీమ్ కప్పులూ, వాటిల్లో స్పూన్లూ, ప్లేట్లల్లో జెల్లీ ముక్కలూ కస్టర్డ్ ముక్కలూ, మరోప్లేటులో ఫ్రూట్ శాండూ తెచ్చి, మధ్యబల్ల మీదుంచింది యిల్లాలు. అందరికీ అందించింది. ఆమెకూతురు ఒక ప్లేటునిండా క్రీమ్ బిస్కట్లుతెచ్చి బల్లమీదుంచింది. మళ్లా వెళ్లి డ్రింకు నింపిన గ్లాసులతో ట్రేతెచ్చి వుంచింది. అంతా యెగబడి ఆవురావుర్న తిన్నారు. డ్రింకు తాగలేక చూస్తున్నారు. ఇద్దరుపిల్లలు యింకా ఐస్‌క్రీమ్ కావాలన్నారు.

అంత తినరాదు. అలవాటు లేక గొంతునెప్పి వస్తుంది, అన్నది యిల్లాలు.

నావి తీసుకు తినండి. వాళ్ళకు తెలియ దమ్మాయ్, ఇవ్వకపోతే యిల్లుపీకి పందిరేస్తారు. నీకు వాళ్ళసంగతి తెలి యదు. రసనా డ్రింకేనా అది. అది వాళ్ళకు పడదు. ఎలర్జి కొలా, రిమ్‌జిమ్, థమ్సప్ అవితాగుతారు. అవి ఎకస్ట్రాగా

కొని ఉంచరూ, పోనీ నే తెప్పిస్తాలే. కుర్రాడిని కేకేయ్ అలా అంటూ తాను రసనా అందుకుని రెండు గ్లాసులు ఖాళీచేసింది వీరక్క.

యిల్లాలు ఇంట్లోకి పోయి చిన్న ప్లాస్టిక్ బుట్టతో కోలా సీసాలు తెచ్చింది. ఓపెనర్‌తో ఓపెన్‌చేసి, కాగితపు పుల్లలు లాగా వున్న గొట్టాలువేసి అందించింది. వీరక్కతోనూ ఒకటి తీసుకుని పుల్లపారేసి తాగేసింది.

తిరపతిలో చాలా వేడిగా వున్నదమ్మాయ్. తాపం. అబ్బాయింకా రాలేదే. ఫోన్‌చేసి వచ్చామే, ఇంట్లో ఉన్నా డన్నారే, వూళ్లోలేడా? పనిమీదేవచ్చాను. ఇంటి విషయాలు వాగటం మొదలెట్టింది.

పిల్లలంతా యింటిముందుచేరి బంతి ఆట ఆడుతున్నారు. అరుస్తున్నారు. పరుగెత్తుతున్నారు. స్కిప్పింగ్ చూస్తు కుక్క వాళ్ళమధ్య సంతోషంతో తిరుగుతున్నది.

సాయంత్రం అయిదున్నర అయింది. గృహస్తు రామం వచ్చాడు. దేవాదాయ ధర్మాదాయ శాఖలో పెద్దవుద్యోగి.

వచ్చావా నాయనా. వెయ్యికళ్ళతో యెదురు చూస్తున్నా. యెదు రెళ్ళింది వీరక్క. అతని ఛాతీమీద రాచింది.

యెప్పుడొచ్చారు పిన్నీ ! అంతా బావున్నారా?

రామంతో కూడా తిరుగుతూ గడగడా చాలా విషయాలతో పాటు, అతని చిన్ననాటి రోజులు, పెళ్ళిసందడి దొర్లించింది.

పొలాలు స్థలాలు యిళ్ళ అమ్మకం, కవులకీయటం వాగుతూ ముఖ్య విషయం దొర్లించింది. కో అపరేటివ్ సొసైటీవారు తక్కువ వ్యయంతో యిల్లు కట్టించి యిస్తారుట. ఒక పోర్షన్‌కి బయానా యివ్వాలిట, తక్కువ వడ్డీ రేటుకి యెనభై వేలుఅప్పు శాంక్షన్ చేయించాలిట, భూమి తనఖా బాంకు వారికి దరఖాస్తు పెట్టిందట. ఆ డబ్బు వస్తుందిట. వాయిదాలపద్ధతి మీదడబ్బు చెల్లించే విధంగా యిళ్లస్థలాలు అమ్ముతున్నారుట. స్థలం యెక్కడో తెలియదుట. వివరాలు కనుక్కో మన్నది.

రామం కి ఆవిడ సైకాలజీ తెలుసు గనక, ఆవిడ నోటికి అడ్డుకట్ట వేయక, బుద్ధిమంతునిలాగ, పెద్దమనిషిలాగా తలూపుతూ, కుర్చీలోకూచుని వింటున్నాడు. ఆమెనోదివింటే కొంత వుద్రేతం తగ్గుతుంది. చేసిపెడతాను అన్నట్టు నటిస్తే పోయే దేమీ లేదుగా. అదీ అతని వుద్దేశం.

పొద్దూకింది, దీపాలు వెలిగినై. వెళ్లాలని గుర్తువచ్చింది పిల్లల్ని కేకేసింది. రామూని బండి మాటాడమన్నది. కలిసి వచ్చిన వారిలో ఒకమ్మాయి కనబడలేదు. ఆ శాస్త్రి పద్మావతి పెళ్ళికూతురు వేపు పిల్ల.

నే నందుకే యింటి పట్టునే వుంటారామం. ఈ వానర సైన్యాన్ని పట్టుకోటం కష్టంగాదూ. వద్దీ, తోడుగుడ్డగావస్తా నని రాగాలుపెట్టి కిందబడి పొర్లితే, సరదా పడుతున్నదని, తెచ్చాను. పిల్లవంటిమీద నగలున్నాయే. యెట్లా? యెటె ళ్ళిందో అని గలాభా చేసింది. వాకిట్లోకి యింట్లోకి తిరిగింది

ఒక జమాను అడిగాడు. వయసెంత? అవి బంగారునగ లేనా? నకిలీవా? స్నేహితు లున్నారా యీ వూళ్లో.

వీరక్క వాడిని కసిరి, కోపంగాచూసి అందినవారినల్లా యిటూ అటూ తోలింది.

అకోమ్మా! వూరు కొత్త, ఆ పిల్ల మెతక, అందం చూసి యెత్తుకుపోయినారేమో, నా మొహాన తిట్లూ, శాపనార్థాలూ, రాసివున్నాయి, రామం అలా నిలబడి చూస్తావేం? కారు డ్రైవ్ చేయి, నాలుగు వీధులూ వెతికిరావాలి, తెలుగూ యింగ్లీషూ కలిపి అరుస్తూ వూదర పెట్టింది వీరక్క.

రామం అభయము ద్రిపట్టి వోదార్పుగా చెప్పాడు.

"యెక్కడికీ పోదు పిన్నీ, చెట్టెక్కి వుంటుంది, నే చూసి దింపి తెస్తా రా పిన్నీ!" స్లోగా మాట్లాడుతూ యింట్లోకి తెచ్చాడు మరో పది నిమిషాలకి పద్మావతి యికిలిస్తు వచ్చింది.

"మంచి దోరకాయలు కనబడితే జామచెట్టెక్కా, నా పంజాబీ దుస్తులూ ఆకుపచ్చ సిల్కువి గదూ, అందుకని మీకు నేను కనపడలేదు" మంచి పెద్ద దోరకాయలు జేబుల్లోంచి తీసి చూపిస్తు నవ్వింది.

"నయమే, మారుపడిపోయావేమో, దోవ తెలియక యెటు పోయినావో అని హడిలిపోతున్నా" అని దగ్గరకు తీసుకుని పద్ది తలమీద రాచింది వీరక్క.

డ్రైవరు తెచ్చిన పెద్దకారులో దూరి, చివరివరకూ గుర్తు

వచ్చినవన్నీ చెపుతూ, ఆ పన్లు చేసిపెట్టమని రామానికి పురమా యిస్తు వెళ్ళిపోయింది వీరక్క.

గృహస్తు, యిల్లాలూ గుమ్మంలో చూస్తు నిలబడ్డారు.

"తగిన పేరే పెట్టారు పెద్దలు" అన్నది యిల్లాలు.

రామం చిరునవ్వు చిందించాడు.

"పిన్ని పెద్దకూతురు విమాన ప్రమాదంలో పోయింది, వార్త అందగానే అలివిగాకుండా శోకాలు పెట్టింది పిన్ని. చుట్టాలు ఓదార్చి ఆదుకున్నారు, కాని నెల తిరక్కముందే పెద్దక్క మనమరాలికి పెళ్ళి సంబంధం స్థిరపరిచింది పిన్ని. వాళ్ళవద్ద మంచి పిలుపు రాగానే చంకలెగరేస్తు, కర్రపెత్తనం చేసే అవకాశం లభించిందని సంతోషిస్తు పెళ్ళి జరపటానికి వెళ్ళింది పిన్ని" అన్నాడు.

((((()))))